క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాటసాని ఓబులరెడ్డి



బనగానపల్లె : పట్టణంలోని కొండపేటలోని చార్‌ధామ్ మసీద్‌లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి మంగళవారం ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మసీద్ పేష్‌మాం, మౌజన్‌లకు కాటసాని ఓబులరెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, ఎంపీటీసీ సభ్యులు తాహెర్, పండ్ల వ్యాపారులు ఖలీల్, ఆరిఫ్, సునార్ ఇక్బాల్, చిరుబుడ్డి సాదక్, యూసుఫ్, మసీద్ కమిటీ సభ్యులు సన్నీ, చాంద్‌భాషా, ఫయాజ్, నవీన్ పాల్గొన్నారు.

మద్దిలేటయ్య హుండీ ఆదాయం రూ.53.87లక్షలు



మద్దిలేటిస్వామి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: జిల్లాలో వైష్ణవ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు భక్తులు సమర్పించిన 89 రోజుల కానుకలు, ముడుపుల హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. దేవదాయశాఖ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ రామాంజనేయులు, చైర్మన్ రామచంద్రుడు, పాలక మండలి సభ్యుల సమక్షంలో హుండీ కానుకలు లెక్కించారు. 75 గ్రా ముల బంగారం, 3కేజీల 500 గ్రాముల వెండితోపాటు రూ. 53,87,307 నగదు వచ్చినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు లక్ష్మినాయుడు, లక్ష్మిదేవి, వెంకటరమణ, వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



గణేష్



మేఘవర్ధన్

డోన్ టౌన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో 2024–25 విద్యా సంవత్సరంకు గాను 5వ తరగతి ప్రవేశానికి ఈనెల 10న నిర్వహించిన పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థి గణేష్ 50మార్కులకుగాను 36 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం మునీంద్ర తెలుపారు. అదేవిధంగా వలిసెల ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మేఘవర్ధన్ 50మార్కులకు 31 మా ర్కులు సాధించినట్లు హెచ్‌ఎం గోపాల్ తెలిపారు. గురుకులకు అర్హత సాధించిన విద్యా ర్థులను ఉపాధ్యాయులు అభినందించారు.


పట్టణంలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

డోన్ టౌన్ : పట్టణంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక పోలీసు దళం సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీఐ సూచించారు.

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : ఆర్యవైశ్య సంఘం యువజన నాయకుడు బచ్చు చక్రి తన భార్య బచ్చు జ్యోతి స్వరూప జ్ఞాపకార్థం మంగళవారం స్థానిక పాతబస్టాండ్‌లో మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. వేసవి నేపథ్యంలో చల్లటి మంచినీటితోపాటు మజ్జిగ పంపిణీని కొనసాగిస్తామని ఈ సందర్భంగా బచ్చు చక్రి తెలిపారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు బచ్చు హంసిని, బచ్చు కేతన్‌సాయి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొచ్చెర్వు శ్రీను, శేగు లోకేష్, సాగర్, ఆదినారాయణ, వాసు, స్ఫూర్తి సభ్యులు సీసంగుంతల మధు, అంజి, నారా యణ స్వామి, మోహన్‌రెడ్డి, వాసు పాల్గొన్నారు.

బిజనవేముల అభివృద్ధి భేష్ !

- రూ. 2.61 కోట్లతో గ్రామం అభివృద్ధి
- ప్రతి వీధిలో సీసీరోడ్లు... తొలగిన మురుగు కష్టాలు
- తాగునీటి కష్టాలకు చెక్
- మారిపోయిన సర్కారు బడి రూపురేఖలు
- అన్నదాతకు ఆయకట్టు రోడ్లు

ఇదికదా... అభివృద్ధి

కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కోవెలకుంట్ల పట్టణానికి మూడు కి.మీ దూరంలో ఉన్న బిజనవేముల గ్రామంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. గ్రామంలో రూ. 2. 61 కోట్లతో చేపట్టిన వివిధ పనులు గ్రామాభివృద్ధికి అద్దం పడుతున్నాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో బిజనవేముల అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచింది. బిజనవేముల, వెలగటూరు గ్రామాలను ఒక సచివాలయ పరిధిలో ఉంటాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పల్లెలో సొంత భవనాలు నిర్మించడంతో గ్రామం పట్టణాన్ని తలపిస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, గడప గడపకు మనప్రభుత్వం, జలజీవన్ మిషన్ తదితర నిధులతో తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, పొలాలకు వెళ్లే రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో గ్రామస్తుల కష్టాలు తీరిపోయాయి. నాడు– నేడు మనబడి కార్యక్రమం ద్వారా సర్కారు బడి రూపురేఖలు మారిపోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రతి వీధిలో సీసీరోడ్లు కళకళ

ఐదేళ్ల క్రితం వరకు గ్రామంలోని ప్రధాన వీధులు మినహా మిగిలిన ఏ వీధి చూసినా బురదమయం. చిన్నపాటి వర్షానికే ఆయా కాలనీల్లోని వీధుల్లో వర్షపునీరు నిల్వ చేరి రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఆయా వీధుల్లో నడవాలంటే నరక యాతనగా ఉండేది. రోజుల తరబడి మురిగు నీరు నిల్వ ఉండంతో దోమలు వృద్ధిచెంది ప్రజలు అనారోగ్యానికి గురయ్యేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడంతో అలాంటి వీధులు సీసీరోడ్లు, డ్రైనేజీలతో కళకళలాడుతున్నాయి. బీసీ, ఎస్సీ, ఓసీ కాలనీలతోపాటు చాకలివీధుల్లో వేసిన సీసీరోడ్లు మెరుస్తున్నాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి సొంత నిధులతో మినరల్‌వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించి గ్రామస్తులకు ఉచితంగా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామం అన్నివిధాలుగా అభివృద్ధి చెందంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



రూ. 62.50 లక్షలతో ఒకే ప్రాంతంలో నిర్మించిన సచివాలయ, ఆర్‌బీకే భవనాలు

గ్రామంలో చేపట్టిన కొన్ని అభివృద్ధి పనులు

- రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం
- రూ. 22.50 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ. 35 లక్షలతో జలజీవన్ నిధులతో ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణం
- రూ. 40 లక్షలతో బీసీ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణం
- రూ. 30 లక్షల గ్రామ పంచాయతీ, మండల పరిషత్‌నిధులతో చాకలి వీధిలో సీసీరోడ్డు
- రూ. 18 లక్షలతో చాకలివీధిలో డ్రైనేజీ
- రూ. 43 లక్షలతో గ్రామం నుంచి వివిధ ప్రాంతాల్లో ఉండే పొలాలకు ఆయకట్టు రోడ్లు
- రూ. 4 లక్షలతో స్మశాన వాటికకు రోడ్డు
- రూ. 3 లక్షల సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్
- రూ. 26 లక్షలతో ప్రభుత్వ పాఠశాల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం



రూ. 35 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు



కాలనీలో కళకళలాడుతున్న సీసీరోడ్డు



రూ. 15 లక్షలతో అమడాలకు వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు

అన్ని వసతులు కల్పించాం



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాం. గ్రామంలోని ప్రతి వీధిలో సీసీరోడ్లు, డ్రైనేజీ వసతి కల్పించి ప్రజలకు మురుగునీటి కష్టాలు తొలగించాం. గతంలో ఎప్పుడూ జరగనివిధంగా గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకపోతోంది. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం. ఎమ్మెల్యే సాయం మరువం.

– భీమిరెడ్డి రమాదేవి, ఎంపీపీ, బిజనవేముల

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



గతంలో గ్రామంలో అంతర్గత రహదారులు లేక వివిధ కాలనీల ప్రజలు ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చాం. జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకు, పైప్‌లైన్ ఏర్పాటుతో గ్రామస్తులకు శాశ్వత తాగునీటి కష్టాలు తీరిపోనున్నాయి. నా హయాంలో గ్రామంలో మౌలిక వసతులు కల్పించడం సంతోషంగా ఉంది.

– పక్కీరమ్మ, గ్రామ సర్పంచ్, బిజనవేముల

ఆయకట్టు రోడ్లతో తొలగిన కష్టాలు



పొలాలకు వెళ్లేందుకు ఆయకట్టు రోడ్లు లేక గతంలో ఇబ్బందులు పడ్డాం ఎరువులు, పంట ఉత్పత్తులు, పశుగ్రాసం తరలించుకునేందుకు అగచాట్లు తప్పేవి కాదు. వర్షాకాలంలో పొలాలకు వెళ్లాలంటే నరక యాతనగా ఉండేది. గ్రామం నుంచి వివిధ ప్రాంతాల్లో ఉండే పొలాలకు వెళ్లేందుకు రూ. 43 లక్షలతో ఆయకట్టు రోడ్లు వేయడంతో రైతులకు కష్టాలు తొలగిపోయాయి. రైతుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– అప్పపోగుల సుబ్బయ్య, బిజనవేముల

వైఎస్సార్‌సీపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయండి



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దుర్గపేట కాలనీ వాసులు

బేతంచెర్ల: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గెలుపు కోసం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు గజ్జి మద్దమ్మ, లచ్చమ్మ, సుహాసిని, నాగలక్షమ్మ, గద్దం నాగేంద్ర, శ్రీనివాసులు, రాములు, మద్దిలేటి, చంద్ర, మల్లికార్జున, జొల్లు మధు, శివ కుమార్, గాలి నాగన్న, క్రాంతి కుమార్, నత్తి చంద్ర, నీలకంఠం, రాజుకుమార్, హరి కృష్ణ, రాజు, నాగేంద్ర ప్రసాద్‌తోపాటు మరో 100 మంది మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి బుగ్గన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, డక్కి శేఖర్, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, నాగ వెంకటేశ్వర్లు, ఎద్దులన్న, నడ్డి శ్రీను, మురళీ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బుగ్గనతోనే సాధ్యం



మహిళలతో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: గ్రామాల అభివృద్ధి తమ తండ్రి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితోనే సాధ్యం అని బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గంలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. జలదుర్గంలో కోటి రూపాయల వ్యయంతో షాదీఖానా నిర్మాణం చేపట్టిన ఘనత ఆర్థిక మంత్రికే దక్కుతుందన్నారు. రహదారి విస్తరణ, జలదుర్గం – నేరేడుచెర్ల రోడ్డు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణాలను పూర్తి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ కామేశ్వరరావు

బనగానపల్లె రూరల్ : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఎంసీసీ, ఎఫ్‌ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎస్‌ఎస్‌టీ, సెక్టర్ ఆఫీసర్స్, అకౌంటింగ్ టీం, తహసీల్దార్లు, పోలీసులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఓటర్లను ప్రలోభలకు గురి చేయు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కొలిమిగుండ్ల తహసీల్దార్లు రవీంద్రారెడ్డి, భాస్కర్, సునీతభాయి, జ్యోతిరత్న కుమారి, జయప్రకాష్, పోలీసు అధికారులు తదతరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కర్రా గిరిజారెడ్డి, మేధాశ్రీరెడ్డి, ప్రణీతారెడ్డి, శివలక్ష్మమ్మ

కోవెలకుంట్ల: సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరలా పట్టం కట్టాలని ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతారెడ్డి, సోదరి శివలక్ష్మమ్మ ప్రజలను కోరారు. మంగళవారం కోవెలకుంట్ల పట్టణంలోని ఎల్‌ఎం కాంపౌండ్, చాకలివీధి, గుద్దేటి కాలనీల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, బనగానపల్లె ఎంపీటీసీ శ్రీవాణితో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమం కోసం అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, నేతన్న నేస్తం, ఈబీసీ నేస్తం, డ్వాక్రా సున్నా వడ్డీ, తదితర పథకాలు వర్తింప చేసి ఆర్థికంగా వారికి చేయూత నిచ్చారన్నారు. 2014 ఎన్నికల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మరలా మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నారని, టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, సప్తగిరి నాగేశ్వరరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి శ్రీనివాసనాయక్, అక్బర్‌బాషా, సుధాకర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో టీడీపీనివీడి వైఎస్సార్‌సీపీలో చేరిన సాదుల మురళీమోహన్‌రెడ్డితో పాటు 250 కుటుంబాల సభ్యులు



వైఎస్సార్‌సీపీలో చేరిన 15వ వార్డు నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : ఎన్నికలు సమీపిస్తుండడంతో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసలపరంపర కొనసాగుతుంది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన తీరు, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులపై వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. మంగళ వారం మండలంలోని కైప గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సాదుల మురళిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కైపకు చెందిన సనత్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రసాదరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నవ వెంగళరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పెద్దరామసుబ్బారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బోసాని బాలిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, చిట్టిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సోడా పెద్దదస్తగిరి, నూర్, గొల్ల నాగేశ్వరరావు, బోయకిట్టన్న, నందివర్గం రాముడు, గుర్రం శ్రీనివాసులు, జే శివరామిరెడ్డి, చింతలయ్య, మునిస్వామి, మునివెంకటేశ్వర్లు, మాలే బాలన్న, గుర్రం తిరుపాల్‌తో పాటు మొత్తం 250 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ 2009–14 ఎన్నికల్లో సాధుల మురళీమోహన్‌రెడ్డి తనకు పూర్తి మద్దతు తెలిపిన్నట్లు గుర్తుచేశారు. 2019 ఎన్నికల్లో ఆయన కొన్ని కారణాల వల్ల టీడీపీలో చేరడం జరిగిందన్నారు. 2024లో మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కైప గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకిరెడ్డి, వెంకటరమణరెడ్డి, గోసాని శివశంకర్‌రెడ్డి, మద్దిరాల శ్రీనివాసరెడ్డి, జడ్డు సుబ్బ లక్ష్మిరెడ్డి, వడిసెల సత్యనారాయణరెడ్డి,వడిసెల శేష సేనరెడ్డి, గొల్ల ప్రతాప్ యాదవ్, బోయ మధు, శివ గంగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

12 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె : పట్టణంలో 15వ వార్డుకు చెందిన 12 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కాటసాని స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన గౌండా షేక్షావలి, షేక్‌హుస్సేన్‌సా, షేక్ పీరా, యూసుప్, షబ్బీర్, చాంద్‌బాషా, అమీనాబీ, మదర్‌బీ, షేకూన్, షేక్‌బీబీ, మైమున్‌తో పాటు మరికొందరు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకులు, కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బేతంచెర్ల: ప్రతిఒక్కరూ గొడవలు, కక్షలకు దూరంగా ఉంటూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఐ ప్రియతం రెడ్డి సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండలంలోని హెచ్ కొట్టాలలో ఎస్‌ఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రాత్రి బస కార్యక్రమం నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని, గొడవలకు పాల్పడినా, సృష్టించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షేక్షావలి, కానిస్టేబుల్ మధు, మహేష్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కోవెలకుంట్ల: స్థానిక జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సింధూరి, కరస్పాండెంట్ సవిత్నాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జనవరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. బాలికల విభాగంలో గుణవర్ష, యోసిత, బాలుర విభాగంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొంటారన్నారు. క్రీడాకారులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు పరమేశ్వరరెడ్డి, పార్వతి, సురేష్, శృతి, అర్జున్‌ను వారు అభినందించారు.

అర్చకులపై దాడి హేయం

డోన్ టౌన్ : అర్చకులపై దాడి హేయమని డోన్ అర్చక సంఘం అధ్యక్షుడు నంద్యాల శంకరశర్మ, కళ్లే శేషావలిశర్మ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకినాడలో అర్చకుల మీద జరిగిన దాడిని ఆయన ఖండించారు. సమాజ హితం కోసం పూజలు, యాగాలు,యజ్ఞాలు నిర్వహించే అర్చకుల మీద దాడి దుర్మార్గమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. సమావేశంలో అర్చక సంఘం సభ్యులు, నాయకులు ప్రణీత్‌శర్మ, రఘునాథశాస్త్రి, హరిస్వామి, సుబ్రహ్మణ్యంశర్మ, భాస్కరశర్మ, కొ్ళ చంద్రశేఖరశర్మ, బాల సుబయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



వృద్ధునితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్



మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న దినేష్ గౌడ్

డోన్ : పార్టీలు, కులమతాలకు అతీంగా పేదల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. పట్టణంలోని తారక రామనగర్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, కౌన్సిలర్లు సుంకన్న, వెంకట రాముడు, రవి రెడ్డి, ఆర్ట్ రమణ ఆధ్వర్యంలో చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు.

చిగురు మాను పేటలో ప్రచారం

పట్టణ పరిధిలోని చిగురుమాను పేటలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు దినేష్ గౌడ్, కౌన్సిలర్లు మౌలాబీ, ఫాతిమాబీ, మహేశ్వర్ రెడ్డి, రైల్వే నాగేంద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దయ్య, మేకల రాజు, మేడా రఘు, పెయింటర్ మాబు, భాస్కర్, సుభాన్ , రాజ్ కుమార్, ఫారెస్ట్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

డోన్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాముడు

బేతంచెర్ల: బీఎస్పీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బేతంచెర్ల మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన జి.రాముడిని ఆ పార్టీ అధ్యక్షుడు పరంజ్యోతి తిరుపతిలో ప్రకటించారు. మారుమూల గ్రామానికి చెందిన రాముడును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎంబీఏ పూర్తి చేయడమే కాకుండా ఎల్ ఎల్‌బీ చదువుతున్నాడు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు రాముడు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తిమ్మనాయినపేటకుచెందిన బోయ నాల్లవ మద్దిలేటి(51) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు తెలిపారు. మద్యం మానుకోలేక పోవడంతో మనస్తాపానికి గురై క్షణికావేశంలో ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

కారును ఢీకొట్టిన లారీ

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రిపల్లె అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారిపై మంగళవారం కారును లారీ ఢీకొట్టింది. జమ్మలమడుగు వైపు నుంచి తాడిపత్రికి వెళ్తున్న కారు అయ్యప్పస్వామి ఆలయం వద్దకు చేరగానే అదే సమయంలో రాజస్థాన్‌కు చెందిన లారీ బేతంచెర్లకు వెళ్తుంది. కారును ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయాడు లారీ డ్రైవర్. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డారు. ప్రమాద విషయాన్ని బాధితుడు సీఐ గోపీనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అవుకు పోలీస్ స్టేషన్ వద్ద లారీని అదుపులోకి తీసుకున్నారు.

క్రైం కార్నర్

ఘర్షణ కేసులో ఇద్దరికి జరిమానా

బనగానపల్లె రూరల్ : ఘర్షణ, దాడి కేసులో విడుదల పెద్దసుబ్బరాయుడు, విడుదల విజయకుమార్‌పై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున బనగానపల్లె కోర్టు జరిమానా విధించినట్లు నందివర్గం ఎస్‌ఐ తిరుపాల్ మంగళవారం తెలిపారు. నందివర్గం గ్రామానికి చెందిన వీరు ఇదే గ్రామానికి చెందిన విడుదల నడిపిసుబ్బరాయుడిపై పాతకక్షలను దృష్టిలో ఉంచుకొని 13–5–2021లో కొడవలితో దాడి చేశారు. ఇరువర్గాల వాదనలు పూర్తికావడంతో జరిమానా విధిస్తూ జడ్జి కిశోర్‌కుమార్ తీర్పు చెప్పారని ఎస్‌ఐ తెలిపారు.

టెట్రా ప్యాకెట్ల స్వాధీనం

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డి సమీపాన మంగళవారం రాత్రి 1,920 టెట్రా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డోన్ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఆటోను సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఆటోలోని 1920 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని శివ కృష్ణ, మధు, షేక్షా తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.